క్లుప్తంగా

వైభవంగా శత ఘటాభిషేకం



కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలో రంగనాథస్వామి దేవాలయంలో వేంకటేశ్వర కల్యాణ మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు స్వామి, అమ్మవార్ల విగ్రహాలకు 108 కలశాలతో వైభవంగా శతఘటాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ప్రముఖ ఆడిటర్ గోసికొండ సుధాకర్ దంపతులు, దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, రామాచార్యులు, చిలుపూరి సురేష్, సుల్తానా సమ్మక్క, శ్రీనివాస్, ప్రసాద్, రోజా, కవిత, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వాహినివాసినిగా రాజరాజేశ్వరి



హన్మకొండ కల్చరల్: శిశిర నవరాత్రుల్లో భాగంగా వరంగల్ ఎంజీఎం ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరి దేవాలయంలో అమ్మవారిని వాహినివాసినిగా అలంకరించి పూజలు నిర్వహించారు. వసంత పంచమిని పురస్కరించుకుని బుధవారం ఉదయం నుంచి ఆలయ అర్చకుడు యెల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వర్‌రావు పర్యవేక్షించారు.

బాల వేంకటేశ్వరుడికి శేష వాహనసేవ

వరంగల్ చౌరస్తా: వరంగల్ రామన్నపేట బట్టలబజారులోని బాల వేంకటేశ్వరుడికి బుధవారం శేష వాహనసేవను నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు చేశారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి



విద్యారణ్యపురి: అనాథ, దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా విద్యా ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలను అందిస్తున్నామని విద్యా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ తెలిపారు. ఈమేరకు అర్హుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండలోని సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 91776 04430 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. సమావేశంలో విద్యా ఫౌండేషన్ గౌరవ సలహాదారుడు గురిజాల తిరుపతిరెడ్డి, కార్యదర్శి కలకోట్ల నరేందర్, బాధ్యులు కృష్ణ, మహ్మద్ రఫీ, రాపాక సోమయ్య, విష్ణు మూర్తి, అనిత, రాజారపు స్వర్ణలత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

17న ఉచిత వైద్య క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

వరంగల్: దేశాయిపేటరోడ్డులోని ఒయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో 17వ తేదీన జన్ను పరంజ్యోతి ఫౌండేషన్, మన అమెరికా తెలుగు సంఘం (మాటా) సంయుక్తంగా నిర్వహించనున్న ఉచిత వైద్య క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరంజ్యోతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జేఎస్.పరంజ్యోతి, మాటా వ్యవస్థాపక సలహాదారుడు ప్రదీప్ సామల కోరారు. ఈమేరకు ఒయాసిస్ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మారుతున్న జీవన శైలీ కారణంగా క్యాన్సర్ చాపకింద నీరులా వ్యాపిస్తోందని చెప్పారు. క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నా వ్యాధిగ్రస్తుల సంఖ్య మాత్రం తగ్గడం లేదని తెలిపారు. శిబిరంలో రొమ్ము, గర్భాశ్రయ, నోటి క్యాన్సర్లతో పాటు స్క్రీనింగ్ టెస్ట్, ఎక్స్‌రే, బీపీ, షుగర్, రక్తం వంటి పలు రకాల వైద్య పరీక్షలు చేయనున్నట్లు వివరించారు.

రైల్వే సంఘ్ ఎలక్ట్రిక్ షెడ్ బ్రాంచ్ నూతన కార్యవర్గం



కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఎలక్ట్రిక్ లోకోషెడ్ (ఈఎల్ఎస్) బ్రాంచి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సీడబ్ల్యూసీ సభ్యుడు సాధినేని వెంకటనారాయణ బుధవారం తెలిపారు. ఈమేరకు రైల్వే సంఘ్ సికింద్రాబాద్ డివిజన్ సెక్రటరీ ప్రభురాజ్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు. చైర్మన్‌గా బి.మాధవరావు, వర్కింగ్ చైర్మన్‌గా డి.సాంబమూర్తి, వైస్ చైర్మన్లుగా శారద, దివాకర్, టివి.రాఘవేంద్ర, సెక్రటరీగా టి.బల్వీందర్ సింగ్, అసిస్టెంట్ సెక్రటరీలుగా జి.కుమార్, కిరణ్, కె.విజయ్‌కుమార్, ట్రెజరర్‌గా జె.నర్సింహా రాజు ఎన్నికయ్యారు. కాగా, రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్ సీనియర్ డీఈఈ ప్రశాంత్ కృష్ణసాయి, డీఈఈ, ఏడీఈఈని సభ్యులు కలిశారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం

రామన్నపేట: పుల్వామా దాడిలో అమరులైన జవాన్ల తాగ్యాలు చిరస్మరణీయమని ఎల్‌బీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డీహెచ్.రావు అన్నారు. 2019, ఫిబ్రవరి 14న పుల్వావాలో ఉగ్రవాదుల దాడిలో అమరులైన జవాన్లకు నగరంలోని ఎల్‌బీ కళాశాలలో ఎన్‌సీసీ బెటాలియన్ ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. వారి త్యాగాలను గుర్తుచేసుకున్నారు. జవాన్ల ప్రాణత్యాగాలకు గుర్తుగా ఎన్‌సీసీ కేడెట్లు ముగ్గుతో వేసి వర్ణచిత్రాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎం.సదానందం, మధుకర్‌రావు, సుధాకర్, ఎన్‌సీసీ కేడెట్లు ఓంశ్రీ, సుప్రియ, విష్ణు, ఉషి, సోను, వినీత, చందన, అంజలి, భరత్, ధనుష్, తదితరులు పాల్గొన్నారు.



మౌనం పాటిస్తున్న ఎల్‌బీ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్‌సీసీ కేడెట్లు



ర్యాలీలో పింగిళి కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు

అమర జవాన్లకు నివాళి

హన్మకొండ అర్బన్: పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు ఘన నివాళులర్పించారు. వడ్డేపల్లి నుంచి సుబేదారి మీదుగా చర్చి ప్రాంతం వరకు నినాదాలు చేస్తూ కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కాన్వాయ్‌పై పాకిస్తాన్ ఆత్మాహుతి దళం దాడి చేసి నేటికి ఐదేళ్లు అవుతోందని, దేశ చరిత్రలో 2019, ఫిబ్రవరి 14 బ్లాక్ డేగా ఎప్పటికి నిలిచిపోతుందని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, అధ్యాపకులు రామకృష్ణారెడ్డి, కల్పన, రేణుక, పార్వతి, అవంతి, దివ్యశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటాం..

విద్యారణ్యపురి: నాలుగేళ్లుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కేసీఆర్ క్రికెట్ చాంపియన్‌షిప్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తూ, క్రీడాకారులకు అండగా ఉంటున్నామని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో క్రికెట్ టోర్నీని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తుచేశారు. గ్రామాల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేశామని, క్రీడాకారులకు ప్రోత్సాహం అందించామని వివరించారు. క్రికెట్ టోర్నమెంట్‌లో 26జట్లు పాల్గొంటున్నాయని చెప్పారు. కాగా, 11వ డివిజన్, 63వ డివిజన్ మధ్య మ్యాచ్‌ను వినయ్‌భాస్కర్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, కాకతీయ క్రికెట్ అకాడమీ బాధ్యులు ఫారుక్, కార్పొరేటర్లు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దాస్యం వినయ్‌భాస్కర్, నాయకులు

హార్డ్‌వేర్ షాప్ ప్రారంభం

కాజీపేట రూరల్: కాజీపేట బాపూజీనగర్ మెయిన్ రోడ్డులో విజయ శానిటరీ హార్డ్‌వేర్ స్టోర్‌ను బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాస్టర్లు రవిపాల్, జాషువా, స్టోర్ యజమాని సిరిపాక కుమారస్వామి, కుటుంబ సభ్యులు విజయ, ప్రదీప్, ప్రశాంత్, నాయకులు మర్రి యాదవరెడ్డి, నార్లగిరి రమేష్, అఫ్జల్, శిరుమల్ల దశరథం, గబ్బెట శ్రీనివాస్, దువ్వ కనకరాజ్, ఇమ్మడి రవి, పాలడుగుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ మరోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారు



హన్మకొండ: నరేంద్రమోదీ మరోసారి ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. హనుమకొండ దీన్‌దయాల్ నగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రవాస్ యోజన సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లె నుంచి పట్టణం వరకు ప్రతీగుండె బీజేపీ ప్రభుత్వమే మరోసారి రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. దేశంలో పేదరిక నిర్మూలన బీజేపీతోనే సాధ్యమని అన్నారు. బీజేపీ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ వి.మురళీధర్ గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, దేశిని సదానందం గౌడ్, నరెడ్ల ప్రవీణ్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన



బొడ్రాయిని దర్శించుకుంటున్న భక్తులు



కరీమాబాద్‌లో వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేటలోని సీతారామచంద్ర స్వామి దేవాలయ సమీపంలో, నెహ్రూ సెంటర్ ప్రాంతాల్లో బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని బుధవారం ఉదయం నిర్వహించారు. బొడ్రాయి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొల్లూరి యోగానంద్, సమన్వయ కమిటీ కన్వీనర్ గుండు పూర్ణచందర్, ఆర్‌వైఎఫ్ యూత్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో వేద పండుతులు వెలిదే నరసింహామూర్తి, ప్రభాకర్ శాస్త్రి, భార్గవ శర్మ, ప్రదీప్ శాస్త్రి బృందం నేతృత్వంలో ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బొడ్రాయిని దర్శించుకుని పూజలు చేశారు. బుధవారం రాత్రి 10గంటల నుంచి గురువారం తెల్లవారుజాము 3గంటల వరకు అష్ట దిగ్బంధన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, నాయిని అశోక్, చంద మనోహర్, కొత్త వినయ్, రావుల నరేష్, రాగి శ్రీకాంత్, ఆవునూరి కుమారస్వామి, రావుల సురేష్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కాగా, రంగశాయిపేటలోని బొడ్రాయిని నగర మేయర్‌గుండు సుధారాణితో కలిసి తుని ఆశ్రమాధీశ్వరుడు సద్గురు సచ్చిదానంద సరస్వతి మహాస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

కరీమాబాద్‌లో..

కరీమాబాద్: కరీమాబాద్‌లో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా జరిగాయి. మూడు రోజులుగా నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనను బుధవారం చేపట్టారు. కరీమాబాద్ ప్రాంత వాసులు వచ్చి దేవతామూర్తులను దర్శించుకున్నారు. వేడుకల నేపథ్యంలో కరీమాబాద్ సందడిగా మారింది. అలాగే, వేడుకలను పురస్కరించుకుని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా కమిటీ బాధ్యులు, నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

బెల్ట్‌షాపులో మద్యం స్వాధీనం



వరంగల్: ఏనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌టీఆర్‌నగర్‌లో ఓ బెల్ట్‌షాపులో ఎలాంటి అనుమతి లేకుండా విక్రయిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ టాస్క్‌ఫోర్స్ సీఐ అల్లం రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.20,980ల విలువైన మద్యం స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుడు మత్తే కిషన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఎస్సై బి.శరత్, ఏనుమాముల ఎస్సై పోగుల శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

రజనికి డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో పరిశోధకురాలు రజని బిల్యూరికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. గ్రీవెన్స్ ప్రాసీజర్ ఇన్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ – ఏ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి రజనీకి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల విభాగం అధికారులు తెలిపారు. ఆ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ మనోహర్‌రావు పర్యవేక్షణలో రజనీ బల్యూరి తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా అధికారులు

హన్మకొండ అర్బన్: హనుమకొండ జిల్లా పంచాయతీ అధికారిగా నియమితులైన లక్ష్మీ రమాకాంత్, డీఆర్‌డీఏ పీడీగా నియమితులైన నాగపద్మజ బుధవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను వారు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే, అదనపు కలెక్టర్లను కూడా కలిశారు. అనంతరం వారి వారి కార్యాలయాల్లో విధుల్లో చేరగా, వారికి ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

సీపీని కలిసిన హనుమకొండ ఏసీపీ

వరంగల్ క్రైం: ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా జనగామ నుంచి హనుమకొండకు ఏసీపీగా బదిలీపై వచ్చిన కొత్త దేవేందర్‌రెడ్డి బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి పూలమొక్క అందజేశారు.

సైన్స్ ఫెయిర్‌లో శ్రీవాణికి ప్రథమ బహుమతి

వరంగల్ చౌరస్తా : జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి ప్రథమ బహుమతి లభించింది. లక్ష్మీపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శ్రీవాణి ఆన్‌లైన్‌లో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు డీఈఓ వాసంతి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ చేతులమీదుగా బుధవారం బహుమతి అందుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయ్‌కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు బలవద్ది రాజు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ చౌరస్తా: ప్రజాపాలనలో భాగంగా 200 విద్యుత్ యూనిట్లు, రాయితీ గ్యాస్ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ సూచించారు. వరంగల్‌లోని 27వ డివిజన్ అబ్బనికుంట, యాకుబ్‌పుర, దయానంద కాలనీల్లో ఉచిత విద్యుత్ కోసం ఏజే మిల్స్ నుంచి విద్యుత్ సిబ్బంది బుధవారం సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గూడ శారద, మోహన్, విద్యుత్ అధికారులు రామగిరి శ్రీనివాసచారి, రజాక్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

అంతర్జాతీయ కరాటే పోటీల్లో కెవీ విద్యార్థులు

ఖిలా వరంగల్: హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఫైటర్ మార్షల్ ఆర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10, 11వ తేదీల్లో అంతర్జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో వరంగల్ ఉర్సు కరీమాబాద్‌కు చెందిన కెవీ పబ్లిక్ హైస్కూల్ విద్యార్థులు ఎస్.వరుణ్ బంగారు పతకం, ఎం.యొజిత్, ఎస్.యతిప్సర్ వెండి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి తెలిపారు. పాఠశాలలో వారిని ప్రిన్సిపాల్‌తో పాటు అన్నదేవర ప్రవీణ్‌కుమార్, రాజు, ప్రకాశ్, బండారి సంతోష్, రణదీప్ అభినందించారు.

ఆంజనేయుడి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

నయింనగర్: 54వ డివిజన్ హనుమాన్‌నగర్ డబ్బాల జంక్షన్‌లోని దాసాంజనేయస్వామి గుడి ఆవరణలో ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఆంజనేయ స్వామి 21 అడుగుల విగ్రహానికి బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ పరిరక్షణ కమిటీ నాయకులు, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ సదానందంను కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, బాధ్యులు సన్మానించారు. ఈమేరకు ఆయనకు బొకే అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు ఆర్‌డీ.ప్రసాద్, జరుపుల చందులాల్, మధుకర్‌రావు, అనిల్‌కుమార్, సంతోష్, కల్పనాదేవి, లక్ష్మి, దయాకర్, మంజుల, భాగ్యలక్ష్మి, ప్రియాంక, రేఖశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభకు అవకాశం కల్పించండి

వరంగల్ లీగల్: బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యుడిగా తనకు అవకాశం కల్పించాలని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది తాళ్లపెల్లి జనార్దన్‌గౌడ్ కోరారు. ఈమేరకు పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును బుధవారం కలిసి విజ్ఞప్తి చేశారు.

డిప్యూటీ సీఎం భట్టికి పరామర్శ

హన్మకొండ చౌరస్తా: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హనుమకొండకు చెందిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ మోసెస్‌పాల్ ఆనంద్ బుధవారం పరామర్శించారు. భట్టి సోదరుడు వెంకటేశ్వర్లు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. ఆయన అంత్యక్రియలు ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో జరగగా, భట్టిని కలిసి పరామర్శించారు.

ఉర్సులో దొంగల సంచారం?

ఖిలా వరంగల్: వరంగల్ ఉర్సు కరీమాబాద్‌లోని కుమ్మరివాడలో బుధవారం మధ్యాహ్నం దొంగలు సంచరించినట్లు సమాచారం. దాంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న ఎస్సై వెంకన్న.. ఉర్సు కుమ్మరివాడకు చేరుకుని పర్యవేక్షించారు. చెత్త ఏరుకునే నలుగురు మహిళలను అదుపులోకి విచారించి వదిలేశారు.

టెక్స్‌టైల్ పార్కులోని సమస్యలు పరిష్కరించాలని వినతి

మడికొండ: మడికొండ శివారులోని కాకతీయ వీవర్స్ టెక్స్‌టైల్ పార్కులోని సమస్యలు పరిష్కరించాలని టెక్స్‌టైల్ పార్కు యజమానులు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీని బ్యాంకుల్లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూరపాటి విజయ్‌కుమార్, అంబాటి అశోక్, శ్రీకాంత్, మామిడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా వసంత పంచమి వేడుకలు



పూజలో పాల్గొన్న సీపీ అంబర్ కిషోర్‌ఝా



కాజీపేట: శ్వేతార్క ఆలయంలో అక్షరాభ్యాసం



నిట్‌లో పూజ చేస్తున్న విద్యార్థులు



ఖిలా వరంగల్: పంపిణీ చేసిన డిక్షనరీలను చూపిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

వసంత పంచమి వేడుకలను నగర వ్యాప్తంగా బుధవారం నేత్రపర్వంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల్లో అలంకరణ, అభిషేకాలు, అర్చనలు జరిపించారు. పిల్లలతో అక్షరాభ్యాసాలు చేయించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

- సాక్షి నెట్‌వర్క్

నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిద్దాం



సంతకాలు సేకరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కేయూ క్యాంపస్: నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిద్దామని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందామని రిటైర్డ్ అధ్యాపకుడు శంకర్ నారాయణ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్ఈపీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా కాషాయీకరణ, విద్యా ప్రైవేటీకరణ కోసమే నూతన జాతీయ విద్యా విధానాన్ని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యావిధానాన్ని సమాజంలోని అన్ని వర్గాలు తిరస్కరించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇన్‌చార్జ్ రెహమాన్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానంలో ప్రైవేట్ యూనివర్సిటీలు, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు. ఎన్ఈపీకి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి సంతోష్, అధ్యక్షుడు ఉట్కూరి ప్రణీత్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి రవితేజ, బాధ్యులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం

విద్యారణ్యపురి: హనుమకొండనగరం పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నా ఎంఈఓ రాంకిషన్‌రాజు పట్టించుకోవటం లేదని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు. ఈమేరకు హనుమకొండలోని ఎంఈఓ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఆ సమయంలో ఎంఈఓ లేకపోవటంతో ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ డీఈఓ అబ్దుల్‌హై స్పందించి వెంటనే ఎంఈఓ రాంకిషన్‌రాజుపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కల్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, బాధ్యులు జస్వంత్, ఉదయ్, సాయి పాల్గొన్నారు.



ఎంఈఓ కార్యాలయంలోని ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రైవేట్ స్కూళ్లపై చర్య తీసుకోవాలి

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూళ్లపై చర్య తీసుకోవాలని ఆర్‌టీఐ రాష్ట్ర కార్యదర్శి చంటి ముదిరాజ్ కోరారు. ఈమేరకు హనుమకొండ జిల్లా డీఈఓ ఎండీ.అబ్దుల్‌హైకి బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి, కుమార్ ముదిరాజ్, సంధ్య, ముచ్చర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి సమ్మె, భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

ఈనెల 16న తలపెట్టిన కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పలు సంఘాల నాయకులు కోరారు. ఈమేరకు సమ్మె వాల్‌పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐసీటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూ, ఏఐకేఫ్, సీపీఎం ఆధ్వర్యంలో నగరంలోని వెయ్యి స్తంభాల గుడి నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్మిక హక్కులకు, కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు చేస్తామని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి అన్నారు. సీఐటీయూ కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఏనుమాముల మార్కెట్ నుంచి కాశిబుగ్గ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈనెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు. వరంగల్ అండర్ బ్రిడ్జి ఏరియాలో ఏఐటీయూసీ స్లాబ్ అండ్ లిఫ్ట్ మిల్లర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గంధం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమ్మె వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 16న రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్ నిర్వహించనున్నట్లు మన తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసంపెల్లి సంజీవ తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 16న నిర్వహించనున్న భారత్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కోరారు. ఈమేరకు వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో బుధవారం ధర్నా నిర్వహించారు. గ్రామీణ భారత్‌బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి.

- సాక్షి నెట్‌వర్క్

జీవితాలను నాశనం చేసుకోవద్దు



మాట్లాడుతున్న సీఐ సతీష్

హన్మకొండ చౌరస్తా: మత్తు, ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు హనుమకొండ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సతీష్ సూచించారు. విద్యాశాఖ చొరవతో 'మత్తు పదార్థాల వాడకం – నివారణ చర్యలు' అనే అంశంపై హనుమకొండలోని రెడ్డి కాలనీలోని ప్రోగ్రెస్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మత్తుకు అలవాటుపడితే గమ్యాన్ని చేరుకోలేరని, యవ్వనంలో మత్తుకు బానిసలైతే మొదట హీరోలుగా ఫీలవుతారని, భవిష్యత్‌లో అన్నీ కోల్పోయి జీరోలుగా మిగిలిపోతారని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ ఆశిష్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]

Sd- DUSSA JANARDHAN
B.Com, LLB, ADVOCATE
1-7-1246, Advocates Colony, Hanamkonda,
Warangal- 506001, T.S. Cell: 9849494941

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

రామన్నపేట: హంటర్ రోడ్డు గ్రీన్‌వుడ్ స్కూల్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ గాయపడింది. మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అక్కడికి చేరుకుని క్షతగాత్రురాలిని పోలీస్ వాహనంలో ఎంజీఎంకు తరలించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096

Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)